www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 2 ఫిబ్రవరి 2025
5
తిరుపతి

మహాసభల సందర్భంగా నెల్లూరు సీతారాం ఏచూరి ప్రాంగణంలో అమరవీరులకు నివాళి అర్పిస్తున్న తిరుపతి జిల్లా ప్రతినిధులు వి.నాగరాజు, కందారపు మురళి, ఎ.పుల్లయ్య, డి.జనార్ధన్, టి.సుబ్రమణ్యం, ఎస్.జయచంద్ర, పి.సాయిలక్ష్మి

'బోడిగుండు' బడ్జెట్



కేంద్ర బడ్జెట్‌పై విపక్షాల పెదవివిరుపు

ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పొరేట్లకు రెడ్‌కార్పెట్ పరుస్తూ, సామాన్యులకు నిరాశ మిగిల్చిందన్నది ప్రతిపక్షాల వాదన. కేవలం ఎన్నికలు జరగనున్న బీహార్, ఢిల్లీ రాష్ట్రాలకు పెద్దఎత్తున నిధులను గంపగుత్తుగా కేటాయించారు. అయితే తెలుగు రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేశారు.అందులోనూ కూటమి ఎంపిల ఆధారంగా కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం నడుస్తున్నా నిధుల కేటాయింపు నామమాత్రమేనన్నది అంకెల సంకెలు తెలియజేస్తున్నాయి.

(ప్రజాశక్తి - తిరుపతి టౌన్)

ఆశలు అడియాశలు : వి.నాగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి

ఏపికి కేంద్రం మళ్లీ మొండిచేయే చేపించింది. ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, ప్యాకేజీ వంటి విభజన హామీలను పక్కన పెట్టింది. విభజన చట్టం ప్రకారం వచ్చిన ఏ జాతీయ విద్యాసంస్థకు కేటాయింపులు లేవు. విశాఖ రైల్వే జోన్, ఎన్ఐటి,ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్ ఐటి, ఐఐఎస్ఈఆర్, గిరిజన యూనివర్శిటీ, సెంట్రల్ యూనివర్శిటీ, దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ మెట్రో,ఎయిమ్స్, వెనుకబడిన జిల్లాల నిధులు, రాజధాని నిర్మాణానికి నిధుల ఊసేలేదు. గత ఏడాది కంటే వైజాగ్ స్టీలు ప్లాంట్‌కు 5,327 కోట్లను తగ్గించింది. స్టీలుప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేస్తామని చెప్పలేదు. కడప ఉక్కు ఫ్యాక్టరీ ప్రస్తావనా లేదు.

ప్రజా వ్యతిరేక బడ్జెట్ : కందారపు మురళి, సిఐటియు

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేకంగా ఉంది. సంస్కరణల అమలుకు ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించడం దారుణం. ప్రభుత్వరంగాన్ని బలహీనపరిచే చర్యల్ని మోడీ ప్రభుత్వం కొనసాగిస్తూనే ఉంది. ఇన్స్యూరెన్స్ రంగంలో నూరు శాతం విదేశీపెట్టుబడులను ఆహ్వానించడమే ఇందుకు నిదర్శనం. ఇప్పటికే బిఎస్ఎన్ఎల్, పోస్టల్, బ్యాంకింగ్ రంగాల్లో సంస్కరణల ఫలితంగా ప్రభుత్వరంగం కునారిల్లిపోయింది. కార్మికవర్గం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని దీర్ఘకాలికంగా పోరాటాలు చేస్తున్నా ఈ బడ్జెట్‌లో కనీస ప్రస్తావన లేదు. ప్రజా వ్యతిరేక బడ్జెట్‌కు నిరసనగా 5వ తేదీ బుధవారం పెద్దఎత్తున ఆందోళన చేస్తాం.

ఆంధ్రాకు బోడి గుండు : యార్లపల్లి గోపి, కాంగ్రెస్

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో రాష్ట్రానికి బోడి గుండు గీసింది. రాష్ట్ర విభజన హామీలు ఏ ఒక్కటీ అమలు చేయలేదు. రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ కూడా ప్రకటించలేదు. కొత్త పరిశ్రమలు ఉద్యోగ అవకాశాలు గురించి ఏ మాత్రం కేంద్రం పట్టించుకోలేదు. పోలవరం ప్రాజెక్టు ఎప్పుడు పూర్తిచేసేది చెప్పలేదు. మన్నవరం ప్రాజెక్టు తరలి వెళ్తున్నా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ప్రశ్నించకపోవడం దారుణం. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ బడ్జెట్లో రాష్ట్రానికి కావాల్సిన నిధులు తెప్పించుకోవడంలో విఫలమయ్యారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే రాష్ట్ర అభివద్ధి పరుగులు పెడుతుంది.

కార్పొరేట్లకు రాయితీలు : పి.అంజయ్య, ఆర్‌పిఐ

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ బడా కార్పొరేట్లకు రాయితీలు కల్పించి, పేదలపై భారాలు మోపేలా ఉంది. మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రానికి అన్యాయం జరుగుతూనే ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కేంద్రానికి మద్దతు ఇస్తున్నా ఏమీ చేయలేని పరిస్థితి. రాష్ట్రానికి న్యాయం చేయని మోడీ ప్రభుత్వానికి ఎందుకు మద్దతు ఇస్తున్నారో కూటమి నేతలు ఆలోచన చేయాలి. బడ్జెట్లో దళితులకు తీరని అన్యాయం జరిగింది. ఉత్తరాది రాష్ట్రాలపై మోడీకున్న ప్రేమ దక్షిణాది రాష్ట్రాలపై లేదు. ప్రతిసారీ బడ్జెట్లో ఈ వివక్ష కొనసాగుతూనే ఉంది.

నిరాశాజనకం : పి.మురళి, సిపిఐ

కేంద్ర బడ్జెట్ నిరాశాజనకంగా ఉంది. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే వరాల బడ్జెట్‌గా మారింది. బీహార్, ఢిల్లీలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బడ్జెట్ కేటాయింపులు ప్రకటించినట్లుగా అనిపిస్తుంది. రెండు తెలుగు రాష్ట్రాలకూ తీరని అన్యాయమే జరిగింది. ప్రధానమంత్రి మోడీ మాట్లాడితే 'వికసిత భారత్' పేరుతో జనాన్ని మోసం చేస్తున్నారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు జరగాలి. పరిశ్రమలకు, సాగునీటి ప్రాజెక్టులకు పెద్ద సంఖ్యలో నిధులు కేటాయించాలి. ప్రత్యేక హోదా ఊసే లేదు. విశాఖ ఉక్కు పరిశ్రమకు అవసరమైన గనులను కేటాయించలేదు.

రాష్టానికి ఒరిగిందేమీ లేదు : మద్దిల గురుమూర్తి, ఎంపి



రాష్ట్రానికి నిధులు రాబట్టడంలో కూటమి వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. కూటమి ఎంపిల బలంతో కేంద్రం నడుస్తుంది అని గొప్పలు చెప్పుకోవడంతోనే సరిపోయింది. బీహార్ రాష్ట్రానికి కేటాయించిన మేర కూడా రాష్ట్రానికి నిధులు రాలేదు. బీహార్‌లో త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల అభివృద్ధి, పశ్చిమకోషి నీటిపారుదల ప్రాజెక్టుకు, రైతులకు ప్రయోజనం చేకూర్చే మఖానా ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ పెంచడానికి మఖానా బోర్డు ఏర్పాటుకు నిధులు కేటాయించారు. మొత్తానికి రాష్ట్రానికి రిక్తహస్తం చూపారు. కూటమి ఎంపిలు ఎంతమంది ఉండి ఏం లాభం.. నిధులు రాలేదు.

'కూటమి' కక్షసాధింపు

వైసిపి అభ్యర్థి శేఖర్‌రెడ్డి భవనం కూల్చివేత
అడ్డుకునే ప్రయత్నంలో భూమన, శిరీష అరెస్టు
నిర్మాణానికి అనుమతి లేదన్న డిసిపి

మేయర్ ఆధ్వర్యంలో వైసిపి శ్రేణుల నిరసన

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నిక సోమవారం జరగనుంది. అయితే కూటమికి బలం లేకపోవడంతో ప్రతిపక్ష వైసిపిపై కక్షసాధింపు మొదలయ్యింది. వైసిపి తరపున డిప్యూటీ మేయర్ పదవి పోటీలో ఉన్న శేఖర్‌రెడ్డి ఆస్తులపై కక్షసాధింపు చర్యలకు పూనుకుంది. డిబిఆర్ రోడ్డులోని శేఖర్‌రెడ్డి నిర్మిస్తున్న సెల్లార్‌తో కలిసి ఆరు అంతస్తుల భవనాన్ని మున్సిపల్ కార్పొరేషన్ టౌన్‌ప్లానింగ్ అధికారులు జేసీబీలు, హిటాచీలు తీసుకొచ్చి కూలగొట్టే చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మాజీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి పెద్దఎత్తున వైసిపి శ్రేణులు, పోలీసులు, మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు పెద్దఎత్తున మోహరించారు. భవన నిర్మాణాన్ని కార్పొరేషన్ అధికారులు కూల్చే ప్రయత్నం చేయడంతో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. కొంతమందిని వైసిపి కార్యకర్తలను అరెస్టు చేసి ఎస్‌వి క్యాంపస్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. తరువాత మేయర్ డాక్టర్ శిరీషను, మాజీ డిప్యూటీ మేయర్ అభినయ్‌రెడ్డిని అరెస్టు చేసి పోలీసు వాహనంలో తీసుకెళ్లారు. అంతకుముందు టౌన్‌ప్లానింగ్ అధికారులు పోటీలో ఉన్న శేఖర్‌రెడ్డి భవనం మున్సిపల్ ప్రకాశం పార్కు వద్ద ఉన్నదాన్నీ కూల్చివేయాలని జెసిబిలు తీసుకొచ్చారు. అయితే ఈ భవనానికి మున్సిపల్ రెవెన్యూ అధికారులు పన్నులు విధించి ఉండడంతో వాటిని కూల్చకుండా వదిలేశారు. డిబిఆర్ మాస్టర్‌ప్లాన్ రోడ్డు వద్ద ఉన్న ఆరంతస్తుల భవనాన్ని టౌన్‌ప్లానింగ్ అధికారులు యంత్రాలు తీసుకెళ్లి కూల్చే పనిలో నిమగ్నమయ్యారు.

ఓడిపోతామనే భయంతోనే.. : డాక్టర్ శిరీష, మేయర్

ఓడిపోతామనే భయంతోనే కూటమి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు చేపడుతోంది. కూటమి ప్రభుత్వానికి కార్పొరేటర్ల బలం లేదు. దీంతో వైసిపి డిప్యూటీ మేయర్ అభ్యర్థి శేఖర్‌రెడ్డిపై కక్షసాధింపు చర్యలకు పూనుకుంది. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగే పరిస్థితి లేదు. అభ్యర్థిని బెదిరించి, ఆస్తులను ధ్వంసం చేసి లొంగదీసుకోడానికి ప్రయత్నిస్తున్నారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పదవిని వైసిపి కైవసం చేసుకుంటుంది.

కక్షసాధింపులో భాగంగా కూల్చివేస్తున్న వైసిపి అభ్యర్థి భవనం ఇదే...

భవన నిర్మాణానికి అనుమతి లేదు : మహపాత్ర, డిప్యూటీ సిటీ ప్లానింగ్ ఆఫీసర్

డిప్యూటీ మేయర్‌గా పోటీ చేస్తున్న శేఖర్‌రెడ్డి నిర్మిస్తున్న భవనానికి ఎటువంటి అనుమతులు లేవు. నిర్మాణంలో ఉన్న భవనం 22ఎ పరిధిలో ఉంది. అందులో కొంత భూమి టిటిడికి సంబంధించి ఉంది. అందుకే చర్యలు తీసుకుంటున్నాం. తిరుపతి నగరంలో 22ఎ పరిధిలో అనేక ఎకరాల భూమి ఉంది. అలాంటి చోట నిర్మాణాలు చేయకూడదు. 22ఎ కింద ఉన్న భూములు నిర్మాణాలు చేపట్టాలంటే తప్పనిసరిగా ప్రభుత్వం జీవో ఇవ్వాల్సి ఉంటుంది. ఎవరైనా ఇలాంటి స్థలాల్లో నిర్మాణం చేపడితే కఠిన చర్యలు తీసుకుంటాం.

అరెస్టులు అప్రజాస్వామికం : గురుమూర్తి, ఎంపి

ప్రజాస్వామ్య విధానాలను తుంగలో తొక్కి, అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ కూటమి ప్రభుత్వం కుట్రలకు తెరదీస్తోంది. తిరుపతి నగరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఉన్నా అప్రజాస్వామ్య పద్ధతిలో మా అభ్యర్థి గెలుపును అడ్డుకోడానికి కూటమి పార్టీ కుట్రలు పన్నుతోంది. అభ్యర్థిపై ఒత్తిడి తెచ్చి, భయోత్పాతం సృష్టించేందుకు పన్నాగాలు పన్నుతున్నారు. భూమన అభినయ్‌రెడ్డిని, నాయకులను, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు మచ్చతెచ్చేలా ఉంది. రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకనే అరెస్టులతో భయపెట్టాలని చూస్తున్నారు. ప్రజలే కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారు.

కక్షసాధింపు తగదు : పసుపులేటి సురేష్

తిరుపతి (మంగళం) : కూటమి ప్రభుత్వానికి కక్షసాధింపు తగదని, అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల కాలంలో వైసిపి నేతలను లక్ష్యంగా చర్యలు చేపట్టడం చూస్తుంటే కూటమి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని వైసిపి నాయకులు అరుణ్‌యాదవ్, పసుపులేటి సురేష్ వ్యాఖ్యానించారు. ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ మేయర్‌ను మహిళా పోలీసులు లేకుండానే అరెస్టు చేసి నేలపై కూర్చోబెట్టడం కూటమి ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. శేఖర్‌రెడ్డిని ఉపమేయర్‌గా గెలిపించుకుని తీరుతామన్నారు.

బ్రహ్మాండంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

రూ.7 కోట్లు కేటాయింపు
ప్రతి భక్తునికీ లడ్డూప్రసాదం ఉచితం
మంత్రులు అనగాని, ఆనం సమీక్ష

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ప్రముఖ ఆధ్యాత్మిక పట్టణం శ్రీకాళహస్తిలో ఈ నెల 21వ తేదీ నుంచి పదమూడు రోజులపాటు బ్రహ్మాండంగా శ్రీకాళహస్తీశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశపు మందిరంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల విజయవంతం పై మంత్రులు అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఏడు కోట్ల బడ్జెట్‌తో ప్రతి భక్తుడు సంతప్తి చెందే విధంగా ఏర్పాట్లు జరుగుతాయని తెలిపారు. 13 రోజుల్లో ప్రతిభక్తునికీ లడ్డు ప్రసాదం ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. మహాశివరాత్రి రోజున వాహనాల పార్కింగ్ స్థలం నుంచి ఉచిత బస్సుల ద్వారా ఆలయానికి భక్తులను చేరవేస్తామన్నారు. పట్టణమంతా 450 సిసి టీవీలు, ప్రత్యేక డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ చేస్తూ పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్యూ లైన్ లో వేచి ఉండే భక్తులకు వాటర్ బాటిల్స్ పాలు, బిస్కెట్లు ప్రసాదాలు ఇస్తామన్నారు. బ్రహ్మోత్సవాల్లో 24, 25, 26 తేదీల్లో స్వామి అమ్మ వార్లు ను దర్శించుకున్న మహిళా భక్తులకు జాకెట్టు, అమ్మ వారి పసుపు, కుంకుమ గాజులు వాయనంగా అందిస్తామన్నారు. పసిబిడ్డలు తప్పిపోవడం వంటి ఘటనలు జరగకుండా జిపిఎస్ జియో ట్యాగ్ బ్యాండ్ వేస్తామన్నారు. స్థానికులకు ఫిబ్రవరి 27వ తేదీన ఉచిత దర్శనం కల్పిస్తామని తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరునికి బ్రహ్మోత్సవాల సందర్భంగా పట్టువస్త్రాలు సమర్పణ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానిస్తున్నామని వెల్లడించారు. బ్రహ్మోత్సవాలు ముగిసే లోపే మాస్టర్ ప్లాన్ లో మిగిలిపోయిన ఏకైక భవనాన్ని స్వాధీనం చేసుకొని పరిహారం చెల్లించే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. వాహనాల రాకపోకలకు, ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రతిపాదించిన శివం టు శివం రోడ్డు భూసేకరణకు దేవాదాయ శాఖ నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, ఈవో బాపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి ఏర్పాట్లపై సమీక్షలో మంత్రులు

మంత్రులకు ఎస్సీవి సత్కారం

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల సమీక్షపై శ్రీకాళహస్తికి విచ్చేసిన రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్ లను మాజీ ఎమ్మెల్యే ఎసివి నాయుడు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రులకు శాలువా కప్పి సత్కరించారు. తాజా రాజకీయ పరిస్థితులపై మాట్లాడారు. ట్రస్ట్ బోర్డ్ నియామకం పై చర్చించారు.

శివయ్యను దర్శించుకున్న ఆనం, అనగాని

శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను శనివారం రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్ దర్శించుకున్నారు. ముందుగా వీరికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, ఈవో బాపిరెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం నూతనంగా ఏర్పాటుచేసిన పీఆర్ఓ, సిఆర్వో కార్యాలయాలను మంత్రులు ప్రారంభించారు.

ప్రభుత్వ ఉద్యోగుల నూతన సంఘం లోగో ఆవిష్కరణ

తిరుపతి కేంద్రంగా నూతనంగా ఏర్పడ్డ 'ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సంఘం' లోగో ను జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్య ప్రసాద్, కలెక్టర్ వెంకటేశ్వర్ ఆవిష్కరించారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమంతో పాటు, ఉద్యోగులు ప్రత్యక్ష సామాజిక సేవ చేయాలనే లక్ష్యంతో ఏర్పడ్డ ఈ సంఘానికి వారు శుభాకాంక్షలు తెలిపారు. సంఘం కార్యవర్గంలో అధ్యక్షుడు ఎమ్. అన్వర్ బాషా రెవిన్యూ డిపార్ట్మెంట్, ఉపాధ్యక్షుడు పి. స్వామినాథన్ రెవిన్యూ డిపార్ట్మెంట్, ప్రధాన కార్యదర్శి బి. కిరణ్ కుమార్ రెవిన్యూ డిపార్ట్మెంట్ తదితరులు ఉన్నారు.

తిరుపతిలో పట్టుకై... ప్రజాదృష్టి

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుపతి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక నగరం. మరో పక్క విద్యాకేంద్రంగా ఎదుగుతోంది. ప్రముఖమైన ఈ నగరంపై పట్టుకై రాజకీయ పార్టీలు రకరకాల వ్యూహాలు పన్నుతున్నాయి. కూటమిలోని మూడు పార్టీలు తమదంటే తమదే పైచేయి అనేలా వ్యవహరిస్తున్నాయి. కాషాయ పార్టీ మరో అడుగు ముందుకేసి కేంద్ర స్థాయిలో తమ పలుకుబడితో పెత్తనానికి యత్నిస్తోంది. తమ పార్టీ జిల్లా కమిటీ ప్రమాణస్వీకారాన్ని ఇందుకు వేదిక చేసుకోవడం గమనార్హం.

తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి కొలువైన తిరుపతి, ప్రపంచ ఆధ్యాత్మిక క్షేత్రాల్లో అగ్రభాగాన నిలుస్తోంది. పైగా ప్రపంచంలో మరే ప్రాంతంలో లేని విధంగా ఎనిమిది విశ్వవిద్యాలయాలకు నిలయం కావడంతో విద్యాకేంద్రంగానూ ఎదుగుతుంది. ప్రోటోకాల్‌కు ముఖ్యమైన నగరం. ఇక్కడ ఏమి జరిగిన తక్కువ వ్యవధిలో విశ్వవ్యాప్తం అవుతుంది. ఇలాంటి ప్రాంతాన్ని తమ చెప్పుచేతల్లో ఉంచుకోవాలని బూర్జువా పార్టీలు కుటిల ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. టిడిపికి కంచుకోటైన ఈ అసెంబ్లీ స్థానం. గతంలో వైసిపి గెలుచుకోగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో పొత్తుల్లో భాగంగా జనసేన దక్కించుకుని తమ జెండా పాతింది. ఇప్పటి వరకు తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో బిజెపి కనీసం డిపాజిట్లు దక్కించుకున్న దాఖలాలు లేవు. 1999లో దేశ వ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి పొత్తుల్లో భాగంగా టిడిపి తిరుపతి పార్లమెంట్ స్థానాన్ని బిజెపికి కేటాయించడంతో తెలుగుదేశం పార్టీ సహకారంతో బిజెపి అభ్యర్థి ఎన్.వెంకటేశ్వస్వామి లోక్‌సభసభ్యుడిగా ఎన్నికయ్యారు. అప్పటి నుంచి కనీసం లోకల్‌బాడీ ఎన్నికల్లో కూడా బిజెపి అభ్యర్థులు విజయం సాధించలేకపోయారు. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ఆధ్యాత్మిక కేంద్రాలపై కన్నేసింది. అందులో తిరుపతి ఒకటి. అవకాశం కోసం ఎదురుచూస్తున్న బిజెపి 2024లో జరిగిన ఎన్నికల్లో పొత్తుల్లో భాగంగా తిరుపతిని తీసుకోవాలనుకున్నా స్థానికంగా సరైన నాయకుడు లేకపోవడంతో వెనకడుగు వేసింది. మరో పక్క జనసేన ఈ స్థానం తమకే కావాలనడంతో తప్పనిసరి పరిస్థితుల్లో తిరుపతి అసెంబ్లీ సీటు జనసేనకు కేటాయించారు. ఎట్టకేలకు తొలిసారి జనసేన తిరుపతి అసెంబ్లీ స్థానంలో తమ జెండా పాతింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి భవిష్యతుల్లో ఈ సీటును తామే దక్కించుకోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. తిరుపతికి చెందిన తమ పార్టీ వ్యక్తిని టిటిడి బోర్డు మెంబర్‌గా ఎంపిక చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలిత ప్రకటించిన టిటిడి పాలకమండలి లిస్ట్‌లో బిజెపి నాయకుడి పేరులేదు. రాత్రికి రాత్రే పాలకమండలిలో పేరు చేర్చేలా చేశారు. ఇటీవల బిజెపి జిల్లా నూతన అధ్యక్షుడిగా తిరుపతికి చెందిన వ్యక్తినే ఎంపిక చేశారు. ఇప్పటికే ఇతను వరసిద్ధి వినాయక నిమజ్జన కమిటీ చైర్మన్‌గా, బిజెపి సీనియర్ నాయకుడిగా వ్యవహరిస్తున్నారు. జిల్లా అధ్యక్షుడి ప్రమాణస్వీకారాన్ని తమ పార్టీ ప్రచారం కోసం ఉపయోగించుకోవాలని కేంద్రంలోని పెద్దల సూచనలతో, ఆ కార్యక్రమాన్ని అట్టహాసంగా చేశారు. తిరుపతి నగరం మొత్తం కాషాయి జెండాలు నాటారు. గుడి, బడి, ప్రభుత్వ, ప్రయివేట్ అనే తేడా లేకుండా నగరంలోని అన్ని ప్రదాన కూడళ్లు కాషాయ జెండాలతో నిండిపోయింది. ఆఖరికి జాతీయ నాయకులైన అంబేద్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలు సైతం కాషాయ జెండాల తోరణాల్లో దాక్కోవాల్సి వచ్చింది. బిజెపికి చెందిన రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిని ముఖ్యఅతిథిగా పిలిచి నగరంలో గతంలో ఎపుడూ లేనంత హంగామా చేశారు. గంటా రెండు గంటలు జరగాల్సిన ర్యాలీ సైతం ఐదారుగంటల పాటు సాగేలా నగరవీధుల్లో తిరిగారు. మంత్రి నగరంలో ఓ ప్రారంభోత్సవానికి హాజరుకావాల్సి ఉన్నా వెళ్లలేని పరిస్థితి. ఆఖరికి మంత్రి ఫ్లైయిట్‌కు టైమ్ అవుతున్నా వెళ్లలేక, ఎలాగోలా చివరి నిమిషంలో విమానాన్ని అందుకుని వెళ్లారంటే వారి వ్యూహం ఏ పాటిదో అర్థమవుతోంది. ఇంత చేసినా ప్రజల నుంచి అంతంత మాత్రమే స్పందన ఉండడం కొసమెరుపు.

ఏది ఏమైనా తిరుపతి నియోజకవర్గంపై పట్టుకై ప్రతిపక్షాల మాట దేవుడెరుగు, కూటమిలోని టిడిపి, జనసేన, బిజెపి పార్టీల మధ్య భవిష్యత్తులో సిగపట్టులు తప్పేటట్టు లేదు.

95.68శాతం పింఛన్లు పంపిణీ పూర్తి



భర్త మృతితో అదే పింఛన్ భార్యకు అందిస్తూ...

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం), యంత్రాంగం

తిరుపతి జిల్లా పరిధిలో ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లు శనివారం సాయంత్రానికి 95.68 శాతం పంపిణీ అయినట్లు జిల్లా అధికారులు ప్రకటించారు. ఉదయం పింఛన్ల పంపిణీ మొదలు అవగానే సాంకేతిక కారణంగా రెండు గంటలసేపు పింఛన్ లబ్ధిదారుడి ఆధార్ అనుసంధానం ప్రక్రియ ఆలస్యం అయ్యింది. అటు తర్వాత పింఛన్ల ప్రక్రియ పున్నప్రారంభమైంది. చిన్నపాటి కారణాలతో లబ్ధిదారులకు అందని పింఛన్లను ఆది, సోమవారం లోపు వారి ఇళ్లకు వెళ్లి అందించనున్నట్లు డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శోభన్ బాబు తెలిపారు.

- **శ్రీకాళహస్తిలో...** ఊరందూరు దళితవాడలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, ఎంఎల్ఎ బొజ్జల సుధీర్‌రెడ్డి వెళ్లి పింఛన్లను అందజేశారు. కలెక్టర్ వెంకటేశ్వర్, ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, టిడిపి నేతలు నరసింహయాదవ్, రంగినేని చెంచయ్యనాయుడు, రావిళ్ల మునిరాజానాయుడు పాల్గొన్నారు.
- **గూడూరులో..** 13వ వార్డులో ఎంఎల్ఎ పాశం సునీల్‌కుమార్ అందజేశారు. కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. చెన్నూరు గ్రామంలో తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణిరెడ్డి పంపిణీ చేశారు.
- **చిన్నగొట్టిగల్లులో..** భాకరాపేట దళితవాడకు చెందిన బోరుగుడ్ల ఎర్రయ్య ఇటీవల మృతిచెందగా, ఆయన భార్య రాజమ్మకు తక్షణం 4వేల పింఛన్‌ను పంపిణీ చేసినట్లు కూటమి నాయకులు క్లస్టర్ ఇన్‌ఛార్జి కొట్టే శివకుమార్, కొట్టే సుజాత, బెల్లంకొండ మురళి తెలిపారు.
- **రామచంద్రాపురం (చంద్రగిరి)లో..** ముంగిలిపట్టు పంచాయతి ఎం.కొంగరవారిపల్లిలో ఎంఎల్ఎ పులివర్తి నాని పాల్గొన్నారు. అనంతరం ఎం.కొత్తపల్లి వద్ద ఉన్న హౌసింగ్ కాలనీ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. నాయకులు వి.సుబ్రమణ్యం నాయుడు, దమ్మలపాటి సతీష్ పాల్గొన్నారు.
- **పాకాలలో..** మండలంలోని కావలివారిపల్లి పంచాయతి లింగనపల్లిలో కొత్త వితంతు పింఛన్ అందజేశారు. భర్త జె.నారాయణరెడ్డి మృతిచెందడంతో ఆ పింఛన్‌ను భార్య రాధమ్మకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు క్రిష్ణమనేని సావిత్రి, ప్రభాకర్ పంచాయతీ సెక్రెటరీ బషీర పాల్గొన్నారు.

టీటీడీ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి -తిరుమల

తిరుమలలోని బూందీపోటు, పరకామణి భవనంలో శనివారం టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా పరకామణి భవనాన్ని పరిశీలించిన ఆయన నాణేలు, నోట్లు, బంగారు, వెండి, ఇతర కానుకల విభజన ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హుండీ లెక్కింపులో పాల్గొనే సిబ్బందిని ఏవిధంగా తనిఖీ చేస్తారని ఆరా తీశారు. పరకామణి భవనంలో సిసి టివి నిఘా, భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులను ఆదేశించారు.అనంతరం బూందీపోటుకు చేరుకున్న చైర్మన్ బూందీ తయారీ, నెయ్యి టిన్ లు, పిండి మిక్సింగ్, కన్వేయర్ బెల్ట్ ద్వారా ముడి పదార్థాలను ఆలయంలోకి తరలించే విధానాన్ని పరిశీలించారు. ప్రసాదాల తయారీ విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు.

అకడమిక్ కన్సల్టెంట్లను తొలగించొద్దు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలోని వివిధ కళాశాలల్లో ప్రిన్సిపాల్స్, ఉన్నత అధికారులు కలిసి వర్సిటీ లోని వివిధ కోర్సుల్లో, విభాగాల్లో ఉద్దేశ్యపూర్వకంగా పని భారం తగ్గిస్తూ అకడమిక్ కన్సల్టెంట్స్‌ను తొలగించే ప్రయత్నాన్ని విరమించుకోవాలని శనివారం వర్సిటీ ఇన్చార్జ్ విసి ఆచార్య సిహెచ్ అప్పారావుకు శనివారం ఎస్ఎఫ్ఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నేతలు అక్బర్, అశోక్ కుమార్ మాట్లాడుతూ వివిధ విభాగాల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటం వాస్తవమేనని అయితే ఆయా విద్యార్థులకు ఆప్షనల్ సబ్జెక్టులు ఎంచుకోవడంలో స్వతంత్రం కల్పించాలని, సబ్జెక్టులకు సంబంధించిన అకడమిక్ కన్సల్టెంట్స్‌కు సబ్జెక్టు గురించి విద్యార్థులకు వివరించే అవకాశం ఇవ్వాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్సిటీలలో పూర్తి స్థాయిలో వివిధ విభాగాల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో ఉమ్మడి పీజీ ప్రవేశ పరీక్ష నిర్వహించడం ద్వారా విద్యార్థులకు సంబంధిత నోటిఫికేషన్ గురించి పూర్తి వివరాలు తెలియకపోవడంతో ఎంతోమంది ఉన్నత విద్యకు దూరం అయ్యారన్నారు. ఈ ప్రయత్నాలు ఆపుకోకపోతే విద్యార్థులను, అకడమిక్ కాన్సల్టెంట్స్‌ను సమీకరించి యూనివర్సిటీ బంద్‌కు పిలుపునిస్తామని హెచ్చరించారు.

రైతులకు ఉచితంగా నూగుల పంపిణీ

ప్రజాశక్తి - కె వి బి పురం: కె వి బి పురం మండలం, రాయిపేడు వగత్తూరు గ్రామ రైతులకు ఉచితంగా నూగుల గింజలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్దన్ విచ్చేశారు. కె.వి.కె, కరకంబాడి, జాతీయ ఆహార భద్రతా మిషన్ వారి సహకారంతో రాజ్ కె.డి.కె. శాస్త్రవేత్త దివ్య అనుష ప్రయోగం రైతులకు తక్కువ ఖర్చుతో పంట సాగు విధానాలపై అవగాహన కల్పించారు. తెగుళ్లను తట్టుకుని, ఎక్కువ దిగుబడి ఇచ్చే నూగు విత్తనాలను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ సబ్సిడీ లోన్లకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - యర్రావారిపాలెం: రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా వెనుకబడిన కులాల జీవనోపాధి కల్పన దిశగా బ్యాంకుల ద్వారా సబ్సిడీ లోన్లను అందించనుందని ఎంపీడీవో అరుణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాపారంగంలో 145 రకాల యూనిట్లకు సంబంధించి బ్యాంకు లింకేజితో రాయితీ రుణాలు, 3 స్లాబుల కింద ఇవ్వబడతాయని పేర్కొన్నారు. బీసీ, ఈబీసీలకు చెందినవారు అర్హులని తెలిపారు. ఫిబ్రవరి 7వ తేదీ లోపల ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

జయశ్రీ మృతికి ఎమ్మెల్యే భాను ప్రకాష్ నివాళి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని వేదవ్యాస విద్యా సంస్థ చైర్మన్ నారాయణ బాబు తల్లి జయశ్రీ అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆమె మృతిపట్ల నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ బీసీ సెల్ నాయకులు ఎలుమలై అమ్ములు, శ్రీధర్ రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ ధనపాల్, టిడిపి నాయకులు ఉన్నారు.

అంగన్వాడీల్లో ఉచిత ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి - వరదయ్యపాలెం: ఆదివారం నుండి మండల అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే ఆధార్ ఉచిత క్యాంపు లను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సిఎస్సి జిల్లా మేనేజర్ సతీష్ కోరారు. 5 సంవత్సరాల లోపు చిన్న పిల్లలకు తప్పనిసరిగా ఆధార్ కార్డు నమోదు చేయించాలన్నారు. జిల్లాలోని సి ఎస్ సి ఆపరేటర్లు వారంలో రెండురోజులు అంగన్వాడీ, ప్రభుత్వ ఆసుపత్రులలో ఆధార్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు.

తంబిరెడ్డి బలరామిరెడ్డికి కిలివేటి నివాళి

ప్రజాశక్తి - నాయుడుపేట : ఇటీవల అనారోగ్యతో మృతి చెందిన నాయుడుపేట వైసీపీ సీనియర్ నాయకులు తంబిరెడ్డి బలరామిరెడ్డి పెదకర్మ క్రియలు శనివారం బిరదవాడలోని ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, వైసిపి నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, మాజీ ఏఎంసీ అధ్యక్షులు తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, నాయుడుపేట ఎంపీపీ కురగుండ్ల ధనలక్ష్మి, నాయుడుపేట పట్టణ వైసిపి అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు ఓట్టురు కిషోర్ యాదవ్, నాయకులు కటకం జయరామయ్య, గంధవల్లి సిద్దయ్య ,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో నాణ్యమైన భోజనం అందించాలి: ఏఐఎస్ఎఫ్

ప్రజాశక్తి - క్యాంపస్ : ఎస్వీ యూనివర్సిటీ నిధులు వినియోగించడంపై శ్వేత పత్రం విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయక కార్యదర్శి బండి చలపతి డిమాండ్ చేశారు. తిరుపతి, ఎస్వీ యూనివర్సిటీ డి-మెస్‌లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా బండి చలపతి, వర్సిటీ కార్యదర్శి చంద్రనాయక్‌లు మెస్ బిల్లులు వెంటనే విడుదల చేసి, నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో శివ, హరి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించండి

ప్రజాశక్తి - క్యాంపస్ : ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సిందే అని ఎస్వీయు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుధారాణి, ఆచార్య మురళీధర్ పేర్కొన్నారు. ఎస్వీయూలో కల్చరల్ అఫైర్స్ విభాగం ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సదస్సులో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన పెంచుకొని, వాటిని విధిగా పాటించాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పత్తిపాటి వివేక్, వర్సిటీ విద్యార్థిని, విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెటర్నరీ విద్యార్థులకు స్టైఫండ్ పెంచండి

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం విద్యార్థులకు ఎంబీబీఎస్ విద్యార్థులలాగానే స్టైఫండ్ పెంచాలని పశువైద్య విద్యార్థుల సంఘం అధ్యక్షులు జానపూడి ఇజ్రా డిమాండ్ చేశారు. శనివారం తిరుపతిలోని పశువైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు వర్సిటీ అధికారులకు సమ్మె నోటీస్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నేతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వావిద్యాలయం ఆంగ్ల శాఖ ఆధ్వర్యంలో మార్చ్ నెల 21, 22 వ తేదీలలో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు విభాగాధిపతి ఆచార్య వై.స్ శారద తెలిపారు. సదస్సుకు సంబంధించిన బ్రౌచర్ ను శనివారం ఇంచార్జి విసి ఆచార్య వెన్నం ఉమా సావేరి సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజనీ, ఆంగ్ల శాఖ బోధన సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో వాకర్స్‌కు గుర్తింపు

వాకర్స్ అసోషియేషన్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న రావిళ్ళ మాధవ నాయుడు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : జాతీయ స్థాయిలో పుత్తూరు వాకర్స్ గుర్తింపు రావడం అభినందమని ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు ప్రభావతి పేర్కొన్నారు. శనివారం పుత్తూరు వాకర్స్ భవనంలో జరిగిన ఇంటర్నేషనల్ వాకర్స్ డిస్ట్రిక్ గవర్నర్ బాడీ అధ్యక్ష, డైరెక్టర్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. డిస్ట్రిక్ గవర్నర్‌గా రావిళ్ల మాధవనాయుడు, డిప్యూటీ గవర్నర్ గా లక్ష్మీనారాయణ మూర్తి(పుత్తూరు), వి. శాంతి(తిరుపతి), వి.భాస్కర్రాజు (బెంగుళూరు), ఏ.జీ.పాండియన్(తమిళనాడు), డైరెక్టర్లుగా పి.రామచంద్రయ్య నాయుడు, రఘునాధ రెడ్డి, శ్రీరాములు, కోశాధికారిగా పి.ఎస్. కృష్ణంరాజు, కార్యదర్శి మునికృష్ణయ్య ప్రమాణా స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ఎలక్ట్ డాక్టర్ పి.రవిరాజు, ఏరియా త్రి వైస్ ప్రెసిడెంట్ కుమారస్వామి గౌడ్, రీజనల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణ, గవర్నర్ 102 రామరాజు, శరత్కుమార్ రాజు, లక్ష్మీనారాయణ, పుత్తూరు అధ్యక్ష, కార్యదర్శులు కేవెల్ మూర్తి, రఫీ, ఉషోదయ వాకర్స్ పౌండర్ కోనేటటి రవిరాజు, మునికృష్ణయ్య, కోశాధికారి గుణశేఖర్రెడ్డి, గోపి, కుప్పయ్య శెట్టి, దశరధరామయ్య, స బ్రమణ్యం నాయుడు, నర్సరీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణీకుల విశ్రాంతి భవనం ప్రారంభం

ప్రజాశక్తి -కోట : కోట మండలం, చీకట్ల దిబ్బ ప్రధాన రహదారి వద్ద ప్రయాణీకుల విశ్రాంతి భవనాన్ని శనివారం గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ప్రారంభించారు. స్వర్గీయ చిల్లకూరు రామసుబ్బారెడ్డి సతీమణి జ్ఞాపకార్థంగా టిడిపి సీనియర్ నాయకులు చిల్లకూరు దశరథ రామిరెడ్డి, వెంకటేశ్వరమ్మల సొంత నిధులతో బస్ షెల్టర్ నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా చిల్లకూరు దశరథరామిరెడ్డి అభిమానులు కోట మండలం తిమ్మనాయుడుపాలెం చెరువు వద్ద నుండి బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రయాణీకుల విశ్రాంతి భవనాన్ని నిర్మించడం సంతోషదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎన్డీసీసీ చైర్మన్ నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి,సీనియర్ టిడిపి నాయకులు చిల్లకూరు దశరథరామిరెడ్డి, కోకర్ల మధు యాదవ్, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్ జలీల్ అహ్మద్, తీగల సురేష్ బాబు, నెల్లూరు మోహన్ రెడ్డి, పలగాటి భాస్కర్ రెడ్డి, కోట మండల పార్టీ ఉపాధ్యక్షులు మఠ్రి అనిల్, మీజూరు మల్లికార్జునరావు, కార్తికేయ మినరల్స్ అధినేత రాయపు సుబ్రహ్మణ్యం, పాదర్తి కోటారెడ్డి, పొక్కాళి బాలాజీ శెట్టి ,బల్లెం సుధాకర్, తిరుమూరు మురళి, దామరపు బాబు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రయాణీకుల విశ్రాంతి భవనాన్ని ప్రారంభిస్తున్న గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

ఆదర్శనీయుడు నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి

● ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే పాశం

ప్రజాశక్తి -కోట : స్వర్గీయ నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి లాంటి వారిని ప్రతి రాజకీయ నాయకుడు ఆదర్శంగా తీసుకుని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రాజకీయాలు చేయాలని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు. శనివారం నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కోట మండలంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కోట ఆర్టీసీ బస్టాండ్ నుండి కోట క్రాస్ రోడ్డు వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎన్డీసీసీ చైర్మన్ నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి ,మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్ జలీల్ అహ్మద్, పలగాటి భాస్కర్ రెడ్డి, చిల్లకూరు దశరథ రామిరెడ్డి, మీజూరు మల్లికార్జున రావు, కార్తికేయ మినరల్స్ అధినేత రాయపు సుబ్రహ్మణ్యం, పాదర్తి కోటా రెడ్డి, కోట మండల పార్టీ ఉపాధ్యక్షులు మఠ్రి అనీల్, వాకా విజయభాస్కర్ రెడ్డి ,నెల్లూరు మోహన్ రెడ్డి, కోకర్ల మధు యాదవ్, కొనిశెట్టి రమేష్ పల్లెమల్లు వెంకట కృష్ణారెడి ,పల్లెమల్లు రఘునాథ్ రెడ్డి, తీగల సురేష్ బాబు, షేక్ మస్తాన్ భాష, దామరపు బాబు, టిడిపి నాయకులు నల్లపరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో అథ్లెటిక్ మీట్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో అథ్లెటిక్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, నెల్లూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, నారాయణ ఫార్మసీ కళాశాల విద్యార్థులు హాజరైనారు. 100 మీటర్లు , 200 మీటర్లు, 400 మీటర్లు, 4కు400 మీటర్ల రిలే, లాంగ్ జంప్, షాట్ పుట్, 4కు100 మీటర్ల రిలే, జావెలిన్‌త్రో మొదలగు ఈవెంట్స్‌లో 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గూడూరు డిఎస్పీ గీత హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతు క్రీడలు ఆరోగ్య విషయంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. రవిప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డా. జె వి భాస్కర్,, స్పోర్ట్స్ ఇంఛార్జ్ డా. డి. రాజేష్ రెడ్డి,ఫిజికల్ డైరెక్టర్స్ రాఘవయ్య, సౌమ్య , అధ్యాపక, అధ్యాపకేతర ఎ.ఓ.యం సుధీర్, ఎ.ఓ.కొండారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తున్న డీఎస్పీ గీత

ఫీజు పోరును విజయవంతం చేయండి

● చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

తిరుపతి సిటీ : పేద విద్యార్థుల ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఫిబ్రవరి 5న బుధవారం నిర్వహించే ఫీజుపోరును విజయవంతం చేయాలని వైఎస్ఆర్సీపీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పిలుపునిచ్చారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలో ఆయన ఇంటి వద్ద ఫీజు పోరుకు సంబంధించిన వాల్ పోస్టర్లను శనివారం విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులపై కక్ష కట్టిందన్నారు. విద్యా దీవెనకు రూ.2800 కోట్లు, వసతి దీవెనకు రూ.1100 కోట్లు మొత్తం రూ.3900 కోట్లు రాష్ట్రంలోని విద్యాసంస్థలకు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబుల్ రెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

స్థానిక కోటా దర్శనాల్లో స్వల్ప మార్పు

ప్రజాశక్తి -తిరుమల ప్రతినెలా మొదటి మంగళవారం తిరుమల, తిరుపతి స్థానికులకు టీటీడీ కల్పిస్తున్న స్థానిక కోటా దర్శనాల్లో ఈనెల స్వల్ప మార్పు చేశారు. ఈనెల మొదటి మంగళవారమైన 4వ తేది రథసప్తమి పర్వదినం రావడంతో భక్తుల రద్దీని దష్టిలో ఉంచుకుని రెండో మంగళవారమైన 11వ తేదీకి స్థానిక కోటా దర్శనాలను మార్పు చేశారు. తిరుమలలోని బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్, తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో 9వ తేది ఆదివారం టోకెన్లను జారీ చేయనున్నారు. స్థానికులు ఈ మార్పును గమనించి టోకెన్లు పొందాల్సిందిగా టీటీడీ విజ్ఞప్తి చేసింది.

మఠం ఆస్తుల పరిరక్షణకు న్యాయ పోరాటం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామితో పాచికలాడిన హథీరాం బావాజీ మఠానికి సంబంధించిన ఆస్తులను ఆక్రమించి కోర్టులలో స్టే ఆర్డర్లు తీసుకువచ్చి అక్రమంగా అనుభవిస్తున్నారని, దీనిపై న్యాయపోరాటం చేసి మఠం ఆస్తులను పరిరక్షిస్తామని జనసేన పార్టీ తిరుపతి అసెంబ్లీ బాధ్యులు కిరణ్ రాయల్ స్పష్టం చేశారు. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో తిరుపతి పరిసర ప్రాంతాలలో ఉన్న 300 ఎకరాల మఠం భూములను ఆ పార్టీకి సంబంధించిన నాయకులు దౌర్జన్యంగా ఆక్రమించారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిని, రుద్ర కిషోర్ పాల్గొన్నారు.

తుడ టవర్స్ నిర్మాణంలో రాజీపడొద్దు

తుడ టవర్స్ పరిశీలనలో కమిషనర్

తిరుపతి టౌన్ : తిరుపతి పట్టణాభివద్ధి సంస్థ (తుడా) ఆధ్వర్యంలో రాయల చెరువు రోడ్డు లో నిర్మిస్తున్న తుడా టవర్స్ నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడంలో రాజీ పడొద్దని తుడా ఉపాధ్యక్షులు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను, నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. శనివారం ఉదయం నగరంలోని రాయల్ చెరువు రోడ్ లో నిర్మిస్తున్న తుడా టవర్స్ నిర్మాణ పనులను ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం తుడా కార్యాలయంలో అధికారులతో సమావేశమై సమీక్షించారు. సమావేశంలో సెక్రటరీ వెంకట నారాయణ, సూపరింటెండెంట్ ఇంజినీర్ కష్ణారెడ్డి, అడ్వైజర్ రామకష్ణ రావు ఉన్నారు.

నగరంలో సుందరీకరణ పనులు : తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని డివైడర్లు, కూడళ్ళ లో జరుగుతున్న సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్, స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం నగరంలోని సుబ్బలక్ష్మి కూడలి, రామానుజ కూడలి, లీలామహల్ కూడలి, తదితర ప్రాంతాల్లో సుందరీకరణ పనులు, గొల్లవాని గుంటలో క్రికెట్ స్టేడియం పనులను, పాత మునిసిపల్ కార్యాలయం స్థానంలో నూతనంగా నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్ నిర్మాణ పనులను ఇంజినీరింగ్, స్మార్ట్ సిటీ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు.

డయల్ యువర్ కమిషనర్ రద్దు: సోమవారం డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను రద్దు చేస్తున్నట్లు కమిషనర్ శనివారం పేర్కొన్నారు. వచ్చే సోమవారం యధావిధిగా జరుగుతాయని పేర్కొన్నారు.

ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలి: ప్రతి పేద కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. తుడా కార్యాలయంలో కమిషనర్ అధ్యక్షతన సిటి లెవల్ టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం శనివారం జరిగింది. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా), దీనదయాళ్ జాతీయ పట్టణ జీవనోపాధుల సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని జీవనోపాధుల కల్పనకు సంబంధించిన అన్ని శాఖలు, పరిశ్రమలు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక సంఘ సభ్యులతో సిటీ లైవిలిహుడ్ టాస్క్-ఫోర్సు కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ డి.రవీంద్ర, రాజేంద్ర ప్రసాద్, సి.ఎం.ఎం. యం న్ . క ష్ణ వే ణి పాల్గొన్నారు.

సామాజిక సేవలో శ్రీ గాయత్రి స్కూల్

ప్రజాశక్తి - గూడూరు టౌన్: గూడూరులోని శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా కటకరాజ వీధిలో ఉన్న సాయిరామ్ ఛారిటీ వృద్ధాశ్రమానికి బియ్యం, కూరగాయలు, ఫ్యాన్‌లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకురాలు కళ్యాణి, శ్రీ గాయత్రి స్కూల్ కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బియ్యం, కూరగాయలు, ఫ్యాన్‌లు అందిస్తున్న శ్రీ గాయత్రి స్కూల్ యాజమాన్యం

ఘనంగా పదవీ విరమణ మహోత్సవం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : కళ్యాణపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న కుమారస్వామి పదవి విరమణ కార్యక్రమం పుత్తూరులోని విశ్రాంతి ఉపాధ్యాయుల భవనము నందు విద్యాశాఖ అధికారి తిరుమల రాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి తిరుమల రాజు మాట్లాడుతూ కుమారస్వామి ప్రధానోపాధ్యాయులుగా చేసిన సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మండల ఉపాధ్యాయులు, కుమారస్వామి బంధుమిత్రులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన కుమారస్వామిని ఘనంగా సత్కరిస్తున్న దృశ్యం

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -దొరవారిసత్రం : మండల పరిధిలోని, తొగరాముడి పంచాయతీకి చెందిన కొక్కుపల్లి వారి కండ్రిగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమంలో (ఆర్ బిఎస్‌కె) భాగం గా విద్యార్థులకు పలురకాల ఆరోగ్య పరీక్షలు చేయడం జరిగింది. ఈ వైద్య పరీక్షలలో విద్యార్థులకు రక్త శాతం నిర్ధారణ, పలు రకాల వ్యాధి నిర్ధారణ పరీక్ష లను నిర్వహించారు. రక్తహీనత కలిగిన విద్యార్థులకు ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.శ్రీనివాసులు, ఏఎన్ఎం రాజకుమారి, ఎం ఎల్ హెచ్ పి ఎన్.భాగ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్ జి.మునెమ్మ, ఆశా వర్కర్ ఎన్, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

తృటిలో తప్పిన పెను ప్రమాదం

పోలీస్ కంట్రోల్ రూమ్‌పైకి దూసుకెళ్లిన బియ్యపు లారీ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణ పరిధిలోని కార్వేటినగరం కూడలిలో పోలీస్ కంట్రోల్ రూమ్‌పైకి లారీ దూసుకెళ్లింది. ఆ సమయానికి పోలీసులు ఎవరూ కంట్రోల్ రూమ్‌లో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పుత్తూరు పోలీసులు లారీ డ్రైవర్‌ని అదుపులోకి తీసుకోవడం జరిగింది. బ్రేకులు ఫెయిల్ అవడంతో లారీ అదుపు తప్పి కంట్రోల్ రూమ్ లోకి దూసుకెళ్లిందని డ్రైవర్ యుగంధర్ తెలిపాడు.బియ్యం లారీను ట్రాక్టర్ సాయంతో వెలికి తీసారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

ట్రాన్స్‌ఫార్మర్ల దొంగలు అరెస్ట్

ప్రజాశక్తి - పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలో వ్యవసాయ పంపుసెట్లు, ట్రాన్స్ఫార్మర్లు, స్టార్టర్లు దొంగతనాలు చేస్తున్న వారిని సిఐ సంగమేశ్వర రావు అరెస్టు చేయశారు. అనిల్, కిరణ్, రమణయ్య, పార్థు, నిరంజన్, చిన్నలను అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందని, వీరి దగ్గర్నుంచి కొనుగోలు చేస్తున్నారని వారిని కూడా అదుపులో తీసుకున్నామని సీఐ తెలిపారు.ఈ ముఠాలో మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని త్వరలో పట్టుకుంటామని తెలిపారు. ఈ విచారణలో ఎస్సై నాగరాజ్, సిబ్బంది ఉన్నారు.

చిట్టేడు బ్రాందీ షాపులో చోరీ

ప్రజాశక్తి -కోట : చిట్టేడు గ్రామ పంచాయతీలోని మెట్రో వైన్స్ షాపులో శుక్రవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఎక్సైజ్ అధికారులు, ఎస్సై పవన్ కుమార్ చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ పుటేజీల్లో రికార్డయిన చోరీ చేసిన వ్యక్తులను పోలీసులు గాలిస్తున్నారు.

సంక్షిప్తం

ప్రపంచ పుస్తక ప్రదర్శన ప్రారంభం

క్యాంపస్ : ప్రపంచ పుస్తక ప్రదర్శనను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం న్యూఢిల్లీలోని ప్రారంభించారు. ఈ ప్రపంచ పుస్తక ప్రదర్శనను నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహిస్తుంది. తిరుపతి జాతీయ సంస్కత విశ్వవిద్యాలయం ఈ మెగా బుక్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొంది. ఈ పుస్తక ప్రదర్శనలో విశ్వవిద్యాలయం తరపున డా.జ్ఞానరంజన్ పండా, డైరెక్టర్ ఉత్కల్ పరిషత్, డా.వసంత్ డిప్యూటీ లైబ్రేరియన్ ఉన్నారు.

జనరల్ మేనేజర్ పోస్టుకు వాక్-ఇన్ ఇంటర్వ్యూ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) టీటీడీ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో కాంట్రాక్టు ప్రతిపాదికన జనరల్ మేనేజర్ పోస్టుకు వాక్ ఇన్ ఇంటర్వ్యూను నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు కిషోర్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సహకార శాఖలో అసిస్టెంట్ రిజిస్ట్రార్, అంత కు పైబడి కేడర్లు పదవీ విరమణ పొందిన వారు అర్హులన్నారు. ఉత్సా హం ఉన్నవారు ఈనెల 10వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించే వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరవ్వాలన్నారు. మరిన్ని వివరాలకు 7780795330, 9959670942 ను సంప్రదించాలన్నారు.

సిపిఎం ర్యాలీకి తరలిరావాలని విజ్ఞప్తి

రేణిగుంట : నెల్లూరులో శనివారం అట్టహాసంగా సిపిఎం రాష్ట్ర మహాసభలు ప్రారంభమయ్యాయని, మూడో తేదీ నెల్లూరులో జరగనున్న భారీ ర్యాలీ, బహిరంగసభలకు భారీ ఎత్తున జనం కదిలిరావాలని రేణిగుంట- ఏర్పేడు మండలాల ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్ పిలుపునిచ్చారు. గురవరాజుపల్లి పంచాయతీ సిడబ్ల్యూసి హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని గోడపత్రికను ఆవిష్కరించారు. నెల్లూరు ఆత్మకూరు బస్టాండ్ వద్ద భారీ ప్రదర్శన, విఆర్ హైస్కూలు గ్రౌండ్‌లో బహిరంగసభ జరుగుతాయని తెలిపారు. నాయకులు ఈశ్వరమ్మ, సి డబ్ల్యూ సి హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు శివ, విజయ్, నాగూర్ భాష తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) :: PUTTUR.
O.S.No.238/2016

Between:-
P.S. Anitha ...**Plaintiff**
And:-
A. Gopal (died) and others ...**Defendants**

SUMMONS TO DEPENDANT No.8 AND 10

To:
D8: V.R. Jyothi, W/o Late. V.D. Raghupathi.
D10: V.R. Vinodh, S/o Late. V.D. Raghupathi.
Both are residing at D.No.5-48-A, Sangunda veedhi, Puttur town and Mandal, Tirupati district.

Madam/Sir,
Please take summons that the plaintiff filed the above suit against you and others for partition of the plaint schedule properties and the said suit was posted to 05-02-2025 for your appearance. If you have got any objections you may appear on 05-02-2025 at 10.30 AM. either in person or through your counsel and file your objections. In the event of your failure, the matter will be decided exparte.
Hearing date: 05-02-2025
Sri T.M. Purushotham, BA, BL,
Sri B. Jayasekhara Reddy, B.A, BL,
Advocate for plaintiff, Puttur

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION):PUTTUR.
O.S.No.45/2024

Between:-
D. Gayathri ...**Plaintiff.**
And:-
S. Hrushikesava Raj and others ...**Defendants.**

SUMMONS AND NOTICE TO DEFENDANT No.1,7 AND 11.

To:
D1: S. Hrushikesava Raju, S/o Late. S. Lakshmi Narayana Raju.
D7: S. Sirisha, W/o S. Hrushikesava Raju.
Both are residing at O.B.R. Kandriga village & post, Vadamalapeta Mandal, Tirupati District.
D11: J. Kishan, S/o J. Krishnama Raju, Thirumalarajukandriga village & post, Puttur Mandal, Tirupati district.

Sirs/Madam,
Please take summons and notices that the plaintiff filed the above suit against you and others for partition of the plaint schedule properties and also I.A.No. 100/2024 for grant temporary injunction not to alienate the petition schedule properties till the disposal of the suit. The said suit and I.A. was posted to 05-02-2025 for your appearance in the above suit and I.A. If you have got any objections you may appear on 05-02-2025 at 10.30 A.M. either in person or through your counsel and file your objections. In the event of your failure, the matter will be decided exparte.
Hearing: 05-02-2025.
Sri K. Purushotham, M.A., B.L.,
Advocate for plaintiff.

ఫారమ్ నెం.14,
(రెగ్యులేషన్ 33(2) చూడండి)
రిజిష్టర్డ్ అక్నాలెడ్జ్‌మెంట్ ద్వారా, దస్తీ విఫమైతే ప్రచురణ ద్వారా
రికవరీ ఆఫీసర్ 1/2 వారి కార్యాలయం,
డెట్స్ రికవరీ ట్రిబ్యూనల్, హైదరాబాద్(డిఆర్‌టి2)
1వ అంతస్తు త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్ - 500001

డిమాండ్ నోటీసు

రికవరీ ఆఫ్ డెట్స్ & బ్యాంక్రప్టసీ చట్టం, 1993 లోని సెక్షన్స్ 25 నుండి 28 మరియు ఇన్‌కంటాక్స్ చట్టం, 1961, రెండవ షెడ్యూలులోని రూల్2 క్రింద నోటీసు

ఆర్/784/2024, తేది: 26.12.2024
కెనరాబ్యాంక్
వర్సెస్
శ్రీ లక్ష్మీ వినాయక కన్‌స్ట్రక్షన్స్ మరియు ఇతరులు

టు
సిడి-1) శ్రీ లక్ష్మీ వినాయక కన్‌స్ట్రక్షన్స్, మెస్సర్స్ శ్రీ లక్ష్మీ వినాయక కన్‌స్ట్రక్షన్స్, ప్రొప్రయిటర్‌షిప్ రెప్‌బై ఇట్స్ ప్రొప్రయిటర్, శ్రీ కె.బాలచంద్ర నాయుడు, తండ్రి కె.సుబ్రమణ్యం నాయుడు, ఇ.నెం. 23-80-8/301, ఫ్లాట్ నెం.301, ఆనంద నిలయం, రాయల్ నగర్, తిరుపతి - 517501

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా ఓ.ఎ/60/2024 లో ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్ రికవరీ ట్రిబ్యూనల్ హైదరాబాద్ (డిఆర్‌టి2) వారి జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేయబడిన రికవరీ సర్టిఫికెట్ నందు రూ.32,32,037.20 (రూపాయలు ముప్పై రెండు లక్షల ముప్పై రెండు వేల ముప్పై ఏడు రూపాయల ఇరవై పైసలు) పెండెంటిలైట్ మరియు తేది: 30.01.2024 నాటి నుండి ఏడాదికి 9.15% సాధారణ వడ్డీ ద్వారా భవిష్యత్తు వడ్డీ అమలులోకి వస్తుంది మరియు ఖర్చులు రూ.80455(ఎనభై వేల నాలుగు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే)లు బకాయి ఉన్నారని తెలియ జేస్తున్నది.(ఉమ్మడి మరియు విడివిడిగా/పూర్తిగా/ పరిమితంగా)

2. మీరు నోటీసు అందిన 15 రోజుల లోపు పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాల్సిందిగా ఆదేశించడమైనది. లేని యెడల రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టు బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం, 1993 మరియు ఇందులోని నియమాల ప్రకారం రికవరీ చేయబడుతుంది.

3. తదుపరి విచారణ తేది నాటికి లేదా ఆలోపు మీ ఆస్తుల యొక్క వివరాలను ప్రకటించాలని మిమ్ములను ఆదేశించడమైనది.

4. తదుపరి ప్రొసీడింగ్స్ కొరకు మీరు దిగువ తెలిపిన సంతకందారు ఎదుట తేది: 04.02.2025 ఉ.10.30 గంIIలకు హాజరు కావలెను.

5. పైన తెలిపిన బకాయితో పాటు మీరు దిగువ తెలిపిన వాటిని కూడా చెల్లించవలెను.

ఎ) ఈ సర్టిఫికెట్ /ఎగ్జిక్యూషన్ ప్రొసీడింగ్స్ ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ.

బి) బకాయి వున్న మొత్తం రికవరీ చేయడానికి అయిన ఈ నోటీసు, వారెంట్లు మరియు ఇతర ప్రక్రియలకు అయ్యే ఖర్చులు, వ్యయాలు మరియు ఇతర ఛార్జీలను

నా యొక్క చేతి మరియు ట్రిబ్యూనల్ యొక్క ముద్రతో ఇవ్వబడినది. ఈ తేది: 26.12.2024

రికవరీ అధికారి,
డెట్స్ రికవరీ ట్రిబ్యూనల్,
హైదరాబాద్ (డిఆర్‌టి2)

In The Court of the 1st Addl. Junior Civil Judge, Tirupati
E.A.No.89/2024 in O.S.No.1000/2022

M. Nagaratnamma ...D.Hr
Vs
P.Ramesh Babu (Died) by LR's ...J.Dr's

Notice to J.Dr. No.3 & 4

J.Dr.3) P.Sirisha D/o Late P.Ramesh Babu
J.Dr.4) P.Anusha D/o Late P.Ramesh Babu
Both are Residing at D.No. 4-4-682, Nehru Nagar, Tirupati

పై కనిన D.Hr తన బాకీ రాబట్టు కొనుటకు J.Dr అయిన పి.రమేష్ బాబు మరణించినందున డెత్ బెనిఫిట్స్ కోసం అటాచ్‌మెంట్ పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లో మీ యొక్క హాజరు నిమిత్తం కోర్టువారు తేది. **12.2.2025**కి వాయిదా వేసియున్నా రు. సదరు తేదీన ఉII 10.30 గంIIలకు నేరులోగాని లేక వకీలు ద్వారా హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపు కొనవచ్చును. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది: 12.02.2025
వి.ధనంజయవర్మ
అడ్వకేట్, తిరుపతి

In The Court of the 1st Addl. Junior Civil Judge, Tirupati
E.A.No.2/2025 in E.A.No.89/2024, O.S.No.1000/2022

M. Nagaratnamma ...D.Hr
Vs
P.Ramesh Babu (Died) by LR's ...J.Dr's

Notice to J.Dr. No.3 & 4

J.Dr.3) P.Sirisha D/o Late P.Ramesh Babu
J.Dr.4) P.Anusha D/o Late P.Ramesh Babu
Both are Residing at D.No. 4-4-682, Nehru Nagar, Tirupati

పై కనిన D.Hr తన బాకీ రాబట్టు కొనుటకు J.Dr అయిన పి.రమేష్ బాబు పై డిక్రీ పొందెను. సదరు రమేష్ బాబు మరణించినందున అతని వారసులుగా చేర్చుటకు మనువు దాఖలు చేసినారు. మీ యొక్క హాజరు నిమిత్తం కోర్టువారు తేది. **12.2.2025**కి వాయిదా వేసియున్నా రు. సదరు తేదీన ఉII 10.30 గంIIలకు నేరులోగాని లేక వకీలు ద్వారా హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపు కొనవచ్చును. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది: 12.02.2025
వి.ధనంజయవర్మ
అడ్వకేట్, తిరుపతి

IN THE COURT OF THE HON'BLE X ADDL., DISTRICT JUDGE, TIRUPATI
Execution Petition No. 49 /2023
Arbitration Case. No.35 /2022

Between:
M/s. Shriram Finance Limited, Tirupati Branch rep., by its S.P.A. Holder Ch.Murali ....**Decree Holder**
And:
1. R.D.A.Bharath Kumar
2. S.Srinivasulu ..... **Judgment debtors**

SALE NOTICE TO J.Dr No.1 U/o XXI, R 66 OF C.P.C

To
R.D.A.Bharath Kumar, S/o.R.D.Anandan, D.No.11-4-44, Sri Rama Koil Street, Chintalapatteda Village & Post, Nagari Mandal, Chittoor District.

Please take sale notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount in the above Arbitration Case and the above E.P.is posted for your appearance before the above said Hon'ble Court on 28-02-2025 at 10.30 a.m. either in person or through counsel. In the event of your failure to appear as afore said the matter will be decided as ex-Parte in your absence.
Hearing Date: 28-02-2025
(By Order of the Court)
V.Upendra Reddy, M.A., B.L.,
Advocate for Decree Holder